మోర్తాడ్: మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద శనివారం స్వాతంత్ర్య పోరాట అమరవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖ్‌దేవ్‌ల వర్ధంతి ఘనంగా జరిపారు. స్థానిక ఉద్యమకారుల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేశ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు యామ నర్సయ్య, దశరథ్, బాబురావు, మామిడి గంగాధర్, ముత్తెన్న, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: బ్రిటీష్ సామ్రాజ్యవాదుల్ని గడగడలాడించి దేశంకోసం ఉరికంభం ఎక్కిన షాహీద్ భగత్ సింగ్, సుకు దేవ్, రాజ్‌గురుల 93 వ వర్ధంతిని కమ్మర్‌పల్లిలో సీపీఐఎం ఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) ఆధ్వర్యంలో శనివారం ఘనంగ నిర్వహించారు. ఈ సందర్బంగా మండలకేంద్రలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళులర్పించారు. ఈ సందర్బంగా జిల్లా నాయకుడు సారా సురేష్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణతర్పనం చేసిన భగగత్‌సింగ్, రాజ్‌గురు, సుకుదేవ్‌ల జీవిత చరిత్రను, వారి త్యాగాలను గుర్తు చేశారు. వారి ఆశాయాలను కొనసాగించాలన్నారు. ఇందులో మండల కార్యదర్శి బి.అశోక్, నాయకులు బాలయ్య, కిషన్, సత్తెక్క, ఆనంద్, అశోక్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.


ఆర్మూర్‌లో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

● 'భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలి'

డిచ్‌పల్లి: భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నూతన విద్యా విధానం 2020 రద్దుకై పోరాడాలని టీయూ పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి జయంతి వర్సిటీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆర్ట్స్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జయంతి మాట్లాడుతూ.. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి వర్సిటీ విద్యార్థులకు ఆదర్శం కావలని కేంద్ర ప్రభుత్వం విద్యాను కాషాయికరణ చేయాలనే కుట్రలో భాగంగానే నూతన విద్యా విధానం తీసుకొచ్చారని ఇప్పటికే కొన్ని రాష్ట్రల్లో సిలబస్ లో స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర తోలగించారని ఆరోపించారు. శాస్త్రీయంగా ఉన్న పాఠ్యాంశాలను తోలగిస్తు ఆశాస్త్రీయమైన పాఠాలు పుస్తకాల్లో చేరుస్తున్నారని ఆమె అన్నారు. భగత్ సింగ్ చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలని నూతన విద్యా విధానం రద్దు చేయలన్నారు. ఇందులో నాయకులు రవీందర్, ఆకాశ్, అనిల్, రాకేశ్, అఖిల్, ఆదిత్య, అశ్విత్, పాల్గొన్నారు.

● 'స్వాతంత్ర్య భావజాలాలు కలిగిన వ్యక్తి'

భగత్ సింగ్ చిన్నతనం నుంచే స్వాతంత్ర్య భావజలం కలిగిన వ్యక్తి అని పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయినాథ్ అన్నారు. శనివారం డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్‌పల్లిలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి పురష్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.


టీయూలో బలిదాన్ దివాస్ నిర్వహిస్తున్న ప్రొ.చంద్రశేఖర్

ఈ సందర్భంగా సాయినాథ్‌మాట్లాడుతూ.. భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు. బ్రిటిష్ కంబధ హస్తల నుంచి భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఇన్‌కిలబ్ జిందబాద్ అంటూ బ్రిటిష్ వారు దేశం వెళ్లాలని నినాదాలు చేశారు. 23ఏళ్ల వయస్సులోనే దేశం కోసం ఉరి కంబం ఎక్కిన గొప్ప నాయకుడు భగత్‌సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎఫ్‌టీయూ నాయకులు జేపీ గంగాధర్, సాయిరెడ్డి, సుప్రియ, బాబన్న, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధర్మగౌడ్, నారాయణ, ప్రతాప్, గంగారం, రాములు, లక్ష్మీ, పాల్గొన్నారు.

● టీయూలో బలిదాన్ దివాస్

తెలంగాణ యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద దేశ సేవలో మనమందరం భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు లను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారి ఆశయాలతో విద్యార్థులు ముందుకెళ్లాలని ప్రొ.వాసం చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఏబీవీపీ వర్సిటీ శాఖ ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ధైర్యసహాసాలను విద్యార్థులు ఎప్పుడు గుర్తుంచుకోవాలని స్వాతంత్ర్య కోసం బ్రిటిష్ వారిని దేశం నుంచి తరిపికొట్టిన మహానీయుల చరిత్ర అందరికి ఆదర్శనియమన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ అధ్యక్షుడు సాయికుమార్, అమృత్ చారి, నాగరాజు, పావని, అనిల్, మణి, తరుణ్, రాము, మహర్షి, పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ ఏడో బెటాలియన్‌లో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి కమాండెంట్ రాంప్రకాశ్ నివాళ్లు అర్పించారు.


మెంట్రాజ్‌పల్లిలో నివాళ్లు అర్పిస్తున్న పీవైఎల్ నాయకులు


మోర్తాడ్‌లో నివాళులు అర్పిస్తున్న నాయకులు


కమ్మర్‌పల్లిలో వర్ధంతిలో పాల్గొన్న నాయకులు


మోర్తాడ్‌లో మాట్లాడుతున్న జిల్లా ఐసీడీఎస్ అధికారిణి రసూల్‌బీ

బాలింతలు, గర్భిణులు పౌష్టిక ఆహారం తీసుకోవాలి : రసూబీ

మోర్తాడ్, మార్చి23: గర్భిణీలు, పిల్లలు, బాలింతలు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేసే పోషకాలను తీసుకొని ఆనందంగా ఉండాలని జిల్లా ఐసీడీఎస్ అధికారిణి రసూల్‌బీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పోషణ పక్షోత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, చిన్న పిల్లల తల్లులకు పౌష్టికాహారంపై అంగన్‌వాడీ టీచర్‌లు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో అందజేసే పోషకాలు క్రమం తప్పకుండా వాడి ఆరోగ్యంగా ఉండాలన్నారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. చిన్న పిల్లలకు అన్నప్రసాన చేయించారు. కార్యక్రమంలో స్వర్ణలత, జ్ఞానేశ్వరి, ఉషారాణి,అంగన్‌వాడి టీచర్‌లు, తదితరులు పాల్గొన్నారు.


అక్రమ కట్టడాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

బల్దియాలో అక్రమ కట్టడాల పరిశీలన

ఆర్మూర్ టౌన్, మార్చి 23: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ఎంఆర్ గార్డెన్ వెనుక అక్రమ కట్టడాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. మున్సిపల్ నుంచి తీసుకున్న అనుమతి ప్రకారం భవనాన్ని నిర్మించడం లేదని, మున్సిపల్ చట్టంకు వ్యతిరేకంగా నిర్మాణం కొనసాగిస్తుండడంతో నోటీసులు జారీ చేశామని కమిషనర్ తెలిపారు. ఆయన వెంట టౌన్‌ప్లానింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.


అమీర్‌నగర్ పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మత్తు పదార్థాలపై అవగాహన

కమ్మర్‌పల్లి, మార్చి 23: ఇటీవల కాలంలో మత్తుపదార్థాల కారణంగా విద్యార్థులు, యువత చెడుదారులు పడుతున్నారని, వీటిపట్ల అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండంలోని అమీర్‌నగర్ స్థానిక పాఠశాలో శనివారం విద్యార్థులకు మత్తు పదార్థలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థలు కలిపిన చాక్లెట్‌లు విక్రయిస్తున్నారని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాల జోలికి వెళ్లమని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్ ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు వై.విలాస్, డి.అశోక్, డి.గంగాధర్, గంగకిషన్, మానస, విద్యార్థులు పాల్గొన్నారు


నూత్‌పల్లిలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఏసీడీపీవో జ్యోతి

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

డొంకేశ్వర్, మార్చి 23: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ ఆర్మూర్ ప్రాజెక్టు, ఏసీడీపీవో జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని నూత్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్‌లో పోషణ పక్షంలోభాగంగా పోషకాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాలకు పంపిణీ చేస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం, ఆకు కూరాలలో పౌష్టికాహారాన్ని ఉంటుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంట సూపర్‌వైజర్ అన్నపూర్ణ, అంగన్‌వాడి టీచర్‌లు కళావతి, తదిరతులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

జక్రాన్‌పల్లి, మార్చి23: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గ్రామంలో సుమారు 676పశువులు, ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారిణి డాక్టర్ శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర రాజ్‌కుమార్, పశువైద్యసిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ముప్కాల్, మార్చి23: బాల్కొండ మండల కేంద్రానికి చెందిన తోడుపునూరి భూలక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబ సభ్యులను, కిసాన్‌నగర్ గ్రామానికి చెందిన గొల్లపత్రి మల్లయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబసభ్యులను శనివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కారు ఢీకొని మూడేళ్ల బాలుడి మృతి

● కారు రివర్స్ తీస్తుండగా ఘటన
● నిర్మల్ జిల్లాలో విషాదం
● నిందితుడు నిజామాబాద్ జిల్లావాసి

ఖానాపూర్, మార్చి 23: అజాగ్రత్త.. నిర్లక్ష్యం.. ఓ మూడేళ్ల చిన్నారి నిండు ప్రాణాన్ని బలిగొన్న ఘటన నిర్మల్ జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన సాధుల మహేష్ అనే వ్యక్తి నిర్మల్ జిల్లాలోని కడెం మండలం కొత్త మద్దిపడగ గ్రామంలో గత రెండు నెలలుగా ఆర్ఎంపీ వైద్యుడిగా పని చేస్తున్నాడు. శనివారం ఉదయం బయటకు వెళ్లేందుకు కారును తీశాడు. అయితే కారును రివర్స్ తీసే క్రమంలో మహేష్ అత్యంత వేగంతో.. అజాగ్రత్తగా నడిపాడు. దీంతో అక్కడే తన ఇంటి ముందు ఆడుకుంటున్న అదే గ్రామానికి చెందిన మోతె నర్సయ్య కుమారుడైన మహర్షి (3) అనే బాలుడిని ఒక్కసారిగా ఢీకొట్టింది. కారు వెనక టైర్లు మహర్షిపై ఎక్కడంతో ఆ బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మహర్షి తండ్రి నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదుతో కడెం ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి కేసు నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా.. ప్రమాదానికి కారణమైన మహేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


మృతి చెందిన బాలుడు మహర్షి



ప్రమాదానికి కారణమైన కారు ఇదే


బాల్కొండలో వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రాజాగౌడ్

ఎలాంటి అపోహలకు తావు లేకుండా సర్వే చేయాలి : ఆర్మూర్ ఆర్డీవో

ముప్కాల్, మార్చి23: బాల్కొండ మండల కేంద్రంలోని సర్వే 1333 వివాదాస్పద స్థలంలో ఎలాంటి అపోహలకు తావు లేకుండా సర్వే చేయాలని ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ ఆదేశించారు. శనివారం ఆయన అధికారులతో కలిసి సర్వేను పరిశీలించారు. 224.19ఎకరాల స్థలంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఇచ్చిన ఫిర్యాదులో ఆ ప్రభుత్వ స్థలంలో అధికారులు సర్వే చేపడుతున్నారు. ఈ మేరకు సర్వేను ఆర్డీవో పరిశీలించి పలు సూచనలు చేశారు. గతంలో లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఏలాంటి గొడవలకు తావులేకుండా పారదర్శకంగా సర్వే చేయాలన్నారు.

● ఇంటింటా పట్టాలు పరిశీలన

1995లో వివాద ప్రభుత్వ స్థలంలో పేదలకు ఇచ్చిన పట్టాలను అధికారులు ఇంటింటా తిరుగుతూ పరిశీలించారు. అయితే అప్పటి నుంచి పట్టాలను కొందరు రియాల్టర్లు ఫేక్ పట్టాలను సృష్టించి పేదప్రజల అవసరాలను అసరగా తీసుకొని అందినకాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఇంటింటికి తిరుగుతూ పట్టాలను పరిశీలించి పనిలో పడ్డారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, డీటీ వినోద్, సర్వేయర్‌లు పాల్గొన్నారు.

సొసైటీకి తాళం వేసిన రైతులు

కమ్మర్‌పల్లి, మార్చి 23: మండలంలోని కోనాసముందర్ సహకార సంఘంలో గతకొంతకాలంగా కార్యదర్శి భారీ అవకతవకలు పాల్పడుతున్నట్లు.. సొసైటీ నిధులు సొంతానికి వాడుకున్నట్లు సొసైటీ పరిధి గ్రామాల రైతులు లెక్కలు చూపాలని డిమాండ్ చేస్తూ శనివారం సొసైటీ ముందు బైఠాయించి ఆందోళన చేశారు. అనంతరం సొసైటికి తాలంవేశారు. ఈ మెరకు విచారణ నిమిత్తం జిల్లా కలెక్టర్‌ను కలువనున్నట్లు రైతులు తెలిపారు. సొసైటి కార్యదర్శి రాజేశ్వర్ భారీగా అవకతవకలు పాల్పడుతున్నాడన్న పక్క సమాచారంతో రైతులు శనివారం కార్యదర్శి రాజేశ్వర్‌ను నిలదీయగా.. పొంతనలేని సమాదానాలు చెప్పడంతో సంతృప్తి చెందని రైతులు సొసైటీకి తాళం వేశారు. గతంలో రెండు లారీల యూరియా విక్రయాలతో వచ్చిన డబ్బులు 8లక్షల 80వేలు కార్యదర్శి రాజేశ్వర్ తన సొంతానికి వాడుకన్నట్లు రెండు నెలలక్రితం రైతులు నిలదీయగా అట్టి డబ్బులు తానే చెల్లిస్తానని రైతుల సమక్షంలో ఒప్పుకున్నట్లు రైతులు తెలిపారు. ఈ విషయమై రాజేశ్వర్‌పై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయనున్నట్లు స్థానిక, సొసైటీ పరిధి రైతులు తెలిపారు.

ఆర్మూర్‌లో మహిళ దారుణహత్య

● గొంతుకోసి చంపిన దుండగుడు

ఆర్మూర్ టౌన్, మార్చి 23: పట్టణంలోని సంతోష్‌నగర్‌లో రాసురి లాస్య (22) అనే మహిళను శనివారం గుర్తుతెలియని దుండుగులు గొంతుకోసి దారుణహత్య చేశారు. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన లాస్య రెండేళ్ల కిందట ఆర్మూర్‌కు చెందిన రాసూరి రాకేష్‌ను వివాహం చేసుకుంది. వారికి 8నెలల శ్రీలక్షణ అనే పాప ఉంది. భర్త రాకేష్ బతుకుదెరువు కోసం 8 నెలల క్రితం దుబాయి వెళ్లాడు. శనివారం ఉదయం అత్త చిన్నుబాయి కోరుట్లలో ఉన్న తన కూతురు వద్దకు వెళ్ళింది. మద్యాహ్నం వరకు కాలనీలో ఉన్న ఒకరి ఇంట్లో బీడీలు చేసుకున్న లాస్య సేదాతీరడానికి తన కూతురుతో ఇంటికి వెళ్లింది. మద్యాహ్నం సమయంలో గుర్తుతెలియని దుండగులు లాస్యను హత్య చేసి ఉంటాడని కాలనీవాసులు భావిస్తున్నారు. మృతురాలి కూతురు ఏడుపు విని పక్కింట్లో ఉన్న చిట్టి అనే మహిళ వెళ్లి చూడగా లాస్య రక్తపు మడుగులో పడి ఉంది. దీంతో కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌హెచ్‌వో రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ ద్వారా వివరాలను సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో రవికుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి

నందిపేట, మార్చి 23: మండలంలోని కౌల్‌పూర్ గ్రామపరిధిలో ఉన్న ఎన్‌టీఆర్‌కాలనీకి చెందిన బండారి రవి(20) చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటమునిగి మృతి చెందినట్లు ఎస్ఐ జి.రాహుల్ తెలిపారు. శనివారం తన స్నేహితులతో కలిసి మండలంలోని తల్వేద వాగులో చేపలవేటకు వెళ్లిన రవి ప్రమాదవశాత్తు చనిపోయినట్లు పోలీసులు చెప్పారు. మృతుని తండ్రి బండారి నర్సయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.రాహుల్ పేర్కొన్నారు.

చెరువులో పడి పశువుల కాపారి..

డొంకేశ్వర్, మార్చి 23: మండలానికి చెందిన సుంకరి పెద్ద గంగారాం(44) చెరువులో పడి మృతి చెందాడని ఎస్సై రాహుల్ తెలిపారు. మృతుడు గంగారాం గ్రామంలో గేదేలను మెపుతుండేవాడు. ఈ క్రమంలో రోజు మాదిరిగానే గేదేలను మేపుకుంటూ చెరువు వైపు వెళ్లాడు. చెరువు వద్ద నీళ్ల తాగుతున్న గేదేలను కాస్తుండగా చెరువులో లోతు ఎక్కువగా ఉండడంతో మునిగి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు.

ఖుద్వాన్‌పూర్‌లో 7 లీటర్ల మద్యం పట్టివేత

నందిపేట, మార్చి 23: మండలంలోని ఖుద్వాన్‌పూర్ గ్రామంలో శనివారం ఏడు లీటర్ల మద్యం పట్టుకున్నట్లు ఎస్ఐ జి.రాహుల్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఒక వ్యక్తి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నారని సమాచారం మేరకు ఆ ఇంటిపై దాడి చేసినట్లు పోలీసులు చెప్పారు. మద్యం విక్రయిస్తున్న షాపూర్ సాయన్నను అదుపులోకి తీసుకోని, 7లీటర్ల మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకుని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

చైర్‌పర్సన్‌కు లయన్స్ సభ్యుల సన్మానం

ఆర్మూర్ టౌన్, మార్చి 23: పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో శనివారం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్యశ్రీనివాస్‌లను శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన వన్నెల్‌దేవి లావణ్య శ్రీనివాసు అభినందించి మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ గ్రీన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుజరాతి నివేదన్, కార్యదర్శి అల్జాపూర్ రాజేష్, మాజీ అధ్యక్షుడు చేపూర్ గణేష్, సభ్యులు శ్రీనివాస్, నసీరోద్దిన్, వేణు, సంతోష్, సాయివర్మ, కోడే స్వామి, దోండి నారాయణవర్మ, అల్జాపూర్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.


ఆర్మూర్ చైర్‌పర్సన్‌ను సన్మానించిన లయన్స్ సభ్యులు

ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టు ఏర్పాటు

డిచ్‌పల్లి, మార్చి 23: త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు సూచనాల మేరకు బర్దిపూర్ శివారు బైపాస్ రోడ్డు వెళ్లే దారిలో ఎన్నికల చెక్‌పోస్టును అధికారులు ఏర్పాటు చేశారు. నిజామాబాద్ -డిచ్‌పల్లి ప్రధాన రహదారిపై రాకపోకాలు సాగిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. బర్దిపూర్ శివారులో చెక్ పోస్టుతో రాజకీయ పార్టీల నాయకులకు కలవరం మొదలైంది.

'పంట రుణాన్ని రూ.2 లక్షలకు పెంచాలి'

జక్రాన్‌పల్లి, మార్చి 23: రైతులకు సింగిల్‌విండో ద్వారా పంట రుణాలను రూ.2లక్షల వరకు పెంచాలని సింగిల్ విండో మహాజన సభలో సభ్యులు తీర్మాణించారు. శనివారం మండలంలోని మునిపల్లి గ్రామంలో సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ ఎం.సాయిరెడ్డి అధ్యక్షతన విండో మహాజన సభ జరిగింది. సొసైటీ ద్వారా రైతులకు పంట రుణాలను రెండు లక్షల వరకు పెంచాలని తీర్మాణం చేశారు. అంతకు ముందు సంఘ ఆదాయ, వ్యయ నివేదికను సీఈవో ఆర్.మల్లయ్య విండో మహాజన సభలో చదివి వినిపించారు. ఈ సమావేశంలో చైర్మన్ ఎం.సాయిరెడ్డి, విండో వైస్‌చైర్మన్ రవీంధర్, డైరెక్టర్‌లు, విండో సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

జక్రాన్‌పల్లి, మార్చి 23: మండలంలోని బ్రహ్మణ్‌పల్లి గ్రామంలో ఆర్మూర్ సాంఘీక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఎన్ఎస్ఎస్ శిబిరం కొనసాగుతుంది. గ్రామంలో బాలికల విద్య, శ్రీ సాధికారత, ఉపాధి, ఉద్యోగం అనే అంశాలపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఇంటింటికి వెళ్ళి సర్వే నిర్వహించారు. సైబర్ నేరాలు, ప్లాస్టిక్ వాడకం, కలిగే నష్టాలను ఇంకుడు గుంతల ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి కె.చైతన్యశాంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి, ప్రోగ్రాం సభ్యులు సబిత, ఎస్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

ముప్కాల్, మార్చి 23: బాల్కొండ ఉమ్మడి ఆయా మండలాల్లో పదవ తరగతి పరీక్షల్లో ప్రశాంతంగా కొనసాగుతున్న ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. మండలంలో 488మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ముప్కాల్ మండలంలో 211మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, మెండోర మండలంలో 355మంది విద్యార్థులకు గాను 354మంది పరీక్షలు రాయగా ఒకరు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.



పంటలను పరిశీలిస్తున్న ఏవో

దెబ్బతిన్న పంటల పరిశీలన

రాజంపేట, మార్చి 23: అకాలవర్షం, ఈదురుగాలులతో దెబ్బతిన్న పంటలను ఏవో సుప్రజ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ అకాలవర్షం, ఈదురుగాలులతో కూడిన వర్షం, వడగళ్లతో నష్టపోయిన పంట పొలాలను సర్వేనంబర్ వారిగా సర్వే చేసినట్లు చెప్పారు. ఈదురుగాలులతో వరి, మొక్కజొన్న, కూరగాయ పంటలు దెబ్బతిన్నట్లు తెలిపారు. వర్షం బాగా పడినచోట కాలువలు తీయడంతో పంటకు కొంత నష్టం జరగకుండా అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వ్యవసాయవిస్తరణ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మద్నూర్, మార్చి23: మండలంలోని కుర్ల, సిర్పూర్ సమీపంలోని మంజీరా పరీవాహక ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. శనివారం మద్నూర్ నుంచి వస్తున్న ట్రాక్టర్, బొలెరో వాహనాన్ని పట్టుకున్నామన్నారు. అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

దోమకొండలో కామదహనం



కామదహనంలో పాల్గొన్న గ్రామస్థులు

దోమకొండ, మార్చి 23: మండల కేంద్రంలోని మార్కండేయ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శనివారంరాత్రి కామదహనం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, నాగరాజు, గణేష్, గంగాధర్, ప్రవీణ్, వినోద్, అనిల్, జగదీశ్, మహదేవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో హోలీ సంబరాలు



హోలీ సంబరాలను జరుపుకుంటున్న విద్యార్థులు

బాన్సువాడటౌన్, మార్చి23: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు హోలీ సంబరాలను జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ రోజున పాఠశాలలకు సెలవు కావడంతో విద్యార్థులు ముందుగానే సంబరాలు జరుపకుని అందరూ కలిసి సరదాగా గడిపారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

● నేడు పాతబాన్సువాడలో హోలీ

బాన్సువాడటౌన్: ప్రతీయేటా బాన్సువాడ పట్టణంలో హోలీ సంబరాలను రెండురోజుల పాటు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆదివారం రోజున పాతబాన్సువాడలో, సోమవారం రోజున కొత్త బాన్సువాడలో ప్రజలు హోలీ సంబరాలు జరుపుకోనున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఎల్లారెడ్డి, మార్చి23: ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన జక్కిం కాశీరాం ప్రమాదవశాత్తు మృతిచెందగా కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గాంధారి మండలంలోని ముదేల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. వారికి ఇద్దరు కూతుర్లకు చదువుతోపాటు వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తారని భరోసాఇచ్చారు. అనంతరం మొండి సడాక్, సర్వపూర్ మాజీ ఉప సర్పంచ్ రవితో పాటు 50 మంది బీఆర్ఎస్, బీజేపీకి చెందిన కార్యకర్తలు ఎల్లారెడ్డి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు లక్ష్మణ్, రాములు, నారాయణ, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

ఎల్లారెడ్డి, మార్చి 23: ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన సంధ్యారాణి అనే యువతి శుక్రవారం రాత్రి 11గంటలకు నుంచి కన్పించడం లేదని తల్లి సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బొజ్జ మహేష్ శనివారం తెలిపారు. ఇంట్లో నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిందని యువతి తల్లి సాయమ్మ ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



నినాదాలు చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



బీర్కూర్‌లో భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కామారెడ్డిటౌన్, మార్చి23: జిల్లాకేంద్రంలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిస సంకేళ్ల నుంచి విముక్తి చేయడానికి అతి చిన్న వయస్సులోనే పోరాటాలు చేసి యావత్తు భారతజాతికి స్ఫూర్తిని నింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని ధీరుడని అన్నారు. కార్యక్రమంలోపీడీఎస్‌యూ నాయకులు సురేష్, ప్రకాష్, శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్, మణికంఠ, సాయికృష్ణ, ఏబీవీపీ నాయకులుచరణ్, ఖలీల్, రోహిత్, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో..

బీర్కూర్: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా శనివారం బీర్కూర్ మండల కేంద్రంలోని భగత్‌సింగ్ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది అలుపెరుగని పోరాటం చేసి తమ ధన, మన ప్రాణాలను అర్పించారని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో చిన్న వయసులోనే భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ పాల్గొని చరిత్ర పుటలలో మహావీరులుగా నిలిచిపోయారన్నారు. వారు దేశం కోసం చేసిన పోరాటాలను, ప్రాణత్యాగాలను ప్రతీ భారతీయుడు స్మరించుకోవడంతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్, మండల ప్రధాన కార్యదర్శులు బొంతల శ్రీనివాస్, మల్లెల యోగేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సాయిలు, బీజేపీ సీనియర్ నాయకులు బీరుగొండ, వెంకట్, సాయిబాబా, శ్రీనివాస్, చేపూరి హన్మాండ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భగవన్నామస్మరణతోనే మోక్ష మార్గం

● శ్రీ మధుసూదనానంద సరస్వతీ స్వామి

బాన్సువాడటౌన్, మార్చి23: భగవన్నామస్మరణతోనే మోక్ష మార్గం లభిస్తుందని నాచారం పీఠాధిపతి శ్రీ మధుసూదనానంద సరస్వతీ స్వామీజీ అన్నారు. శనివారం పట్టణంలో పాతబాన్సువాడలో భక్తులు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భక్తులు స్వామీజీ పాదుకలకు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తులనుద్దేశించి స్వామీజీ మాట్లాడుతూ మానవ జన్మ ఉత్తమమైనదని, ప్రతీఒక్కరు భగవంతుని సేవలో తరించాలని సూచించారు. అంతేకాకుండా ఈర్ష్యాద్వేషాలు వీడి సాటి మనిషితో ప్రేమతో మెలగాలన్నారు. కార్యక్రమంలో వేదపండితులు జపాలచంద్ర శేఖరశర్మ, అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విఠల్‌రెడ్డి, గురువినయ్, భక్తులు పాల్గొన్నారు.



పాదుకాపూజ నిర్వహిస్తున్న భక్తులు



మద్నూర్‌లో పోషణ్ పక్వాడలో భాగంగా గర్భిణీలకు సీమంతాలు నిర్వహిస్తున్న సీడీపీవో

గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

మద్నూర్, మార్చి23: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేసే పోషకాలతో కూడిన ఆహారాన్ని గర్భిణీలు, పిల్లలు, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలని మద్నూర్ ప్రాజెక్టు అధికారిణి సునంద అన్నారు. శనివారం మద్నూర్‌లో జరిగిన పోషణ పక్వాన్‌లో భాగంగా మహిళలకు సీమంతాలు నిర్వహించడంతో పాటు చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు మహిళలు, చిన్నారులకు అవగాహన కల్పించారు. బాలింతలు, గర్భిణీలు తాజా ఆకుకూరలు, చిరు ధాన్యాలు తప్పకుండా తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, సూపర్ వైజర్లు, తదితరులున్నారు.

కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షులకు ఘన సన్మానం

నిజాంసాగర్ (మహ్మద్‌నగర్), మార్చి23: నిజాంసాగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, మహ్మద్‌నగర్ మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డిలను కాంగ్రెస్ అధిష్టానం నియమించడంతో శనివారం ఆయా మండలాలోని గ్రామస్థులు వారిని ఘనంగా సన్మానించారు. ఉమ్మడి మండలాల్లోని ఆయా గ్రామాలకు చెందిన గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విచ్చేసి నూతన అధ్యక్షులను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

ఆగని వలసలు

● బీఆర్ఎస్‌కు పలువురి రాజీనామా ● కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికలు



ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీలు

నాగిరెడ్డిపేట, మార్చి 23: జిల్లావ్యాప్తంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు హస్తం గూటికి చేరుతున్నారు. కాంగ్రెస్‌లో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. మండలంలోని ఇద్దరు ఎంపీటీసీలు బీఆర్ఎస్‌ని వీడి శుక్రవారం రాత్రి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని బొల్లారం ఎంపీటీసీ ఓరా లావణ్య, మెల్లకుంట తండా, ఎంపీటీసీ రమావత్ సుజాత, బొల్లారం మాజీ ఉప సర్పంచ్ ధర్మావీర్‌లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు బొల్లారం మాజీ వార్డు సభ్యులు, పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరుగ్యారంటీ స్కీమ్‌లకు ఆకర్షితులై తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఎంపీటీసీలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాం చంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ధనుంజయ్, కోఆప్షన్‌సభ్యుడు షాహెద్ ఉన్నారు.

బీఆర్ఎస్‌కు సెన్సార్ బోర్డు మెంబర్ రాజీనామా

కామారెడ్డిటౌన్: బీఆర్ఎస్‌కు సెన్సార్‌బోర్డు మెంబర్ అతిమాముల రామకృష్ణ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అందుకు సంబంధించిన రాజీనామా లేఖను మాజీ సీఎం కేసీఆర్‌కు పంపించారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి పార్టీలో ఉన్నా తనకు ప్రాధాన్యత ఇవ్వలేదని పేర్కొన్నారు. కొందరు నాయకుల వల్ల అంతర్గతంగా ఇబ్బందులు పడ్డానని, ప్రస్తుత రాజ కీయ పరిణామాల దృశ్య పార్టీకి రాజీనామా చేస్తు న్నట్లు ప్రకటించారు. ఉద్యమ సమయంలో తనకు టీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

గాంధారి: మండలం మొండిసడక్ నర్సాపూర్ మాజీ ఉపసర్పంచ్ సోమరిపేట్ రవి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులతో ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. అదేవిధంగా 50 మంది వరకు ఆ గ్రామానికి చెందిన కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి పలువురి రాజీనామా

బీర్కూర్: బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన 12 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడానికి నిర్ణయించుకున్నట్లు తెలిపారు. త్వరలో బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి సమక్షంలో 500 మంది నాయకులు, కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అబుల్ అహ్మద్, పోగు నారాయణ, నాగరాజు, పోతుల వెంకటేశం, మొగులయ్య, వీరయ్య, సాయిలు, బాలేష్, బాబయ్య, పోతుల వెంకటేశం ఉన్నారు.



బీర్కూర్‌లో మాట్లాడుతున్న నాయకులు



కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఉపసర్పంచ్ రవి

'బీజేపీ కుట్ర రాజకీయాలను మానుకోవాలి'

బీబీపేట, మార్చి23: మండలకేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఏఐసీసీ, ఎన్ఎస్‌యూఐ సోషల్ మీడియా ఖాతాలను స్తంభింపచేయాడాన్ని నిరసిస్తూ బీబీపేట యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నోటికి నల్లగుడ్డలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ దేశంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుట్రరాజకీయాలను చేస్తూ పబ్బం గడుపుతోందని అన్నారు. దేశ ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్, నాయకులు శ్రీనివాస్, అరుణ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



నోటికి నల్లగుడ్డ కట్టుకుని నిరసన తెలుపుతున్న నాయకులు



వేంనరేందర్‌తో కాసుల బాల్‌రాజ్

సీఎం సలహాదారును కలిసిన కాసుల బాల్‌రాజ్

బాన్సువాడటౌన్, మార్చి23: రాష్ట్ర సీఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డిని శనివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చందూర్ జడ్పీటీసీ రమావత్ అంబర్‌సింగ్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాలేక్, గంగాధర్, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

జుక్కల్, ఎల్లారెడ్డి మండలాల అధ్యక్షుల నియామకం

కామారెడ్డి టౌన్, మార్చి 23: జిల్లాలోని జుక్కల్, ఎల్లారెడ్డి మండలాధ్యక్షులను పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు నియామకం చేపట్టినట్లు డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు తెలిపారు. జుక్కల్ మండలంలోని మద్నూర్‌కు ధరస్స సాయిలు, డోంగ్లికి బస్వారాజ్ పటేల్, బిచ్కుందకు గంగాధర్, నిజాంసాగర్‌కు అలె మల్లికార్జున్, పెద్ద కొడప్‌గల్‌కు మహిందర్‌రెడ్డి, జుక్కల్‌కు సంజయ్‌కుమార్, మహ్మద్‌నగర్‌కు రవీందర్‌రెడ్డి, పిట్లంకు హన్మండ్లు, ఎల్లారెడ్డికి కుర్మసాయిబాబా, లింగంపేటకు నారాగౌడ్,నాగిరెడ్డిపేటకు శ్రీధర్‌గౌడ్, సదాశివనగర్‌కు సంగారెడ్డి, తాడ్వాయికి మోహన్‌నాయక్, రాజంపేటకు యాదవ్‌రెడ్డి, రామారెడ్డికి లక్ష్మాగౌడ్‌లను నియమించినట్లు తెలిపారు.

28న ఉచిత వైద్యశిబిరం

రామారెడ్డి, మార్చి23: రామారెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 28న ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి సూపర్‌వైజర్ భీమ్ తెలిపారు. మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న మతిమరుపు, నిద్రలేమి, అతినిద్ర, డిప్రెషన్, అధిక ఒత్తిడి, ఫీట్స్, ఆల్కాహాల్ సంబంధిత వాటిని మాన్పించడం కోసం ఇతరత్రా మానసిక వ్యాధులకు డాక్టర్ రమణ చేత చికిత్స అందించబడుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

సదాశివనగర్, మార్చి 23: ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని పద్మాజీవాడి శ్రీ సాయివిజ్ఞాన్ పాఠశాలలో క్షయపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి అమృతరాజేందర్ మాట్లాడుతూ క్షయరహిత భారతదేశంగా మలిచేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. క్షయవ్యాధి లక్షణాలను సకాలంలో గుర్తిస్తే వ్యాధిని అదుపులో పెట్టవచ్చని తప్పకుండా వైద్యుల పర్యవేక్షణలో టీబీ మందులు వాడితే క్షయను పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్, ఐఎస్ఆర్‌డీవో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రవళి తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న బురుజుల కూల్చివేత

మద్నూర్, మార్చి 23: మండలకేంద్రంలో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్న బురుజులను శనివారం తొలగించారు. చుట్టుపక్కల వారికి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకాధికారి విజయ్ ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. ఇటీవల కలెక్టర్ జితేశ్ విపాటిల్ మండల కేంద్రంలో ప్రమాదకరంగా చుట్టుపక్కల ఇళ్లకు ప్రమాదకరంగా ఉన్న బురుజులను కలెక్టర్ పరిశీలించారు. స్థానికులకు ఇబ్బందులు కలుగకుండా బురుజులను కూల్చివేయాలని ఆదేశించడంతో శనివారం కూల్చివేత కార్యక్రమాన్ని ప్రారంభించారు.

దేశాయిపేటలో కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

బాన్సువాడ, మార్చి23: బాన్సువాడ మండలంలోని దేశాయిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని నూతనగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా నారాయణ, ప్రధాన కార్యదర్శిగా దోమకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కృష్ణమూర్తి, జంగం సాయిలు, పిట్లం, హన్మండ్లు, సయుక్త కార్యయదర్శులుగా పండండి, గంగాధర్‌లను ఎంపిక చేశారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మొరిల్ శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీపీ భూనేకర్ ప్రకాష్, అయ్యల ఆనంద్‌కుమార్, కిషోర్ యదవ్, మంత్రి గణేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

ప్రియా 35 - ఓం భీం బుష్
దర్శన్ - రజాకర్
శాంతి - ప్రేమలు
ప్రియా 70 - భీమా

బాన్సువాడ

వెంకటేశ్వర - రజాకర్
మహేశ్వరి - ఓం భీం బుష్

చికెన్ ధరలు

రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	200	220
వెన్‌కాబ్(కిలో)	:	120	210	230